# ప్రభుత్వ నిధులు లేక అభివృద్ధి శూన్యం....

## ఆరు గ్యారెంటీ లేవు 420 హామీలు అంత

## హస్తం-మున్సిపల్ కౌన్సిలర్ జైపాల్ నాయక్



**వాస్తవ తెలంగాణ మెదక్ జిల్లా సెప్టెంబర్ 07 నాగరాజు యాదవ్ ప్రతినిధి** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ లోని స్థానిక ఆర్డిఓ కార్యాలయానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు పార్టీ అధినేత కేసిఆర్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో మున్సిపల్ వార్డు సమస్యల పైన వినతి పత్రం అందజేశారు మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ మాట్లాడుతూ సన్యాసి కాంగ్రెస్ ప్రభుత్వం పాలన వేయి రోజులు పూర్తి చేసుకున్న ప్రజలకు ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలు 420 హామీలు గాలికి వదిలేసి పేద ప్రజలకు ఉపయోగపడని 22 ఏ జీవో తీసుకొచ్చి ప్రజలకు ఇబ్బంది కలిగేలా చేస్తుందని రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని కెసిఆర్ చేసిన పథకాలకు ఆపేసి 420 హామీలు కూడా అమలు చేయకుండా పబ్బం గడుపుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్లు రాథోడ్ జైపాల్ నాయక్ చెలిమెల రాములు సత్యలింగం బొడ్డు రాధా శ్రీనివాస్ ఐలేష్ యాదవ్ నర్సంపల్లి సర్పంచ్ భాస్కర్ నాయక్ బిఆర్ఎస్ నాయకులు కిష్టారెడ్డి బుక్క విజయ్ మైనార్టీ నాయకులు సత్తార్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు చేరువగా పోస్టాఫీస్ సేవలు

- నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన
- మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** ప్రజలకు మరింత చేరువగా పోస్టాఫీస్ సేవలు అందుతున్నాయని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ అన్నారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో నూతన హంగులతో ఏర్పాటు చేసిన పోస్టాఫీస్ కార్యాలయాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన పోస్టల్ సేవలు అందుబాటులో ఉండేలా నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పోస్టాఫీస్ ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తహసిల్దార్ పరమేశం, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య వార్డు కౌన్సిలర్లు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభివృద్ధే లక్ష్యంగా సేవలు..

## జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా సిహెచ్ విజయలక్ష్మి"




**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అంకితభావంతో సేవలందిస్తూ జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలి పురస్కారం అందుకున్న సిహెచ్ విజయలక్ష్మిని ఈర్లపల్లి గ్రామంలో ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ లావణ్య రాజశేఖర్, వార్డు సభ్యులు, పాఠశాల సిబ్బంది ప్రశంసాపత్రం, పూలమాలలతో ఆమెను అభినందించారు. రంగారెడ్డి జిల్లా టంగుటూరు గ్రామానికి చెందిన సిహెచ్ విజయలక్ష్మి 2008 డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయురాలిగా ఎంపికై నవాబ్‌పేట్ మండలం ఎత్రాజ్‌పల్లి పాఠశాలలో విధులు ప్రారంభించారు. అక్కడ రెండేళ్ల పాటు సేవలందించిన అనంతరం శంకర్‌పల్లి మండలం గోపులారం ప్రాథమికోన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లారు. సహచర ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థుల సంఖ్యను పెంచడంతో పాటు గుణాత్మక విద్య అందించేందుకు విశేష కృషి చేశారు. మండల స్థాయిలో నిర్వహించిన టీఎల్ఎం మేళాలో గణిత బోధనకు ఉపయోగపడే బోధనా-అభ్యసన సామగ్రిని రూపొందించి ప్రశంసలు, బహుమతులు అందుకున్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు నైపుణ్యాలు, సాంస్కృతిక అంశాలు, నైతిక విలువలను బోధిస్తూ వారి సమగ్ర వికాసానికి కృషి చేస్తున్నారు. ప్రస్తుతం చేవెళ్ల మండలం ఈర్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న విజయలక్ష్మి, విద్యారంగంలో చేసిన సేవలకు గాను జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గౌరవ జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావణ్య రాజశేఖర్ మాట్లాడుతూ, "మా గ్రామ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలికి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం ఎంతో గర్వకారణం. ఇదే స్ఫూర్తితో ఉపాధ్యాయులందరూ విద్యార్థుల భవిష్యత్తు కోసం మరింత కృషి చేయాలి" అని అన్నారు. సన్మానానికి స్పందించిన విజయలక్ష్మి, తనను ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఎంపిక చేసిన మండల విద్యాధికారి, జిల్లా విద్యాధికారి మరియు సహచర ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపు తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో కూడా విద్యార్థుల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు చైతన్య, మాధురి, వార్డు సభ్యులు శ్రీనివాస్, అనూషతో పాటు ఇతర వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 1,000 రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన

- 420 హామీలను తక్షణమే అమలు చేయాలి
- ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం
- పట్టా భూములను 22ఎ నుంచి తొలగించాలి
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి
- మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్
- వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ పార్టీ నాయకులు



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన 420 హామీల్లో ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న 22ఎ నిషేధిత జాబితా నుంచి పట్టా భూములను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించి, ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజల సమస్యలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు మేడిపల్లి మురళి, సురభి కుమార్ గౌడ్, శ్రీచూర్ణం చక్రపాణి, అభిషెట్టి రాజశేఖర్, కో ఆప్షన్స్ సభ్యులు ఫయాజ్, సీనియర్ నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, చిమ్ముల దేవేందర్ రెడ్డి, వేణు హుస్సేన్,మహేష్, శ్రీనివాస్ రెడ్డి, తుపాకుల రాజు,శేఖర్ రెడ్డి, మంగయ్య, గోపాల్, వెంకటేష్, సత్తయ్య, పోచయ్య, వినోద్ గౌడ్, రమేష్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాన్ని అణచలేరు

## ఎమ్మెల్యేల అరెస్టులను ఖండించిన గుమ్మడిదల బీఆర్ఎస్ నాయకులు

## మున్సిపల్ కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తల ధర్నా





**గుమ్మడిదల, వాస్తవ తెలంగాణ న్యూస్:** అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాన్ని అణచలేరని, అసెంబ్లీలో ప్రజల తరఫున ప్రశ్నించే తమ గొంతును నొక్కలేరని గుమ్మడిదల మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. సోమవారం అసెంబ్లీ సమావేశాలకు ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు వెళుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. మహిళా ప్రజాప్రతి నిధులను సైతం గౌరవించకుండా పోలీసులతో నిర్బంధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతి నిధులను అక్రమ అరెస్టులతో అడ్డుకోలేరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని, ప్రతిపక్ష నాయకులపై నిర్బంధ చర్యలు ఆపాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజల తరఫున బీఆర్ఎస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు మేడిపల్లి మురళి, సురభి కుమార్ గౌడ్, శ్రీచూర్ణం చక్రపాణి, అభిషెట్టి రాజశేఖర్, కో-ఆప్షన్ సభ్యులు ఫయాజ్, సీనియర్ నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, చిమ్ముల దేవేందర్ రెడ్డి, వేణు, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, హుస్సేన్, మహేష్, తుపాకుల రాజు, శేఖర్ రెడ్డి, మంగయ్య, గోపాల్, వెంకటేష్, సత్తయ్య, పోచయ్య, వినోద్ గౌడ్, రమేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యం.. ప్రజావాణిలో 19 దరఖాస్తులు




**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్‌పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. వివిధ సమస్యల పరిష్కారం కోసం మొత్తం 19 దరఖాస్తులు అందినట్లు ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ తెలిపారు. అందిన ఫిర్యాదుల్లో రెవెన్యూ శాఖకు సంబంధించిన మూడు, విద్యుత్ శాఖకు సంబంధించిన మూడు, మిషన్ భగీరథకు సంబంధించిన ఒక దరఖాస్తు ఉన్నట్లు వెల్లడించారు. అదేవిధంగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ తరఫున 12 దరఖాస్తులు సమర్పించి పలు అంశాలపై జరుగుతున్న అన్యాయాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖల అధికారులకు పంపించి, త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేందర్‌తో పాటు వివిధ శాఖలకు చెందిన సుమారు 20 మంది అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణి ప్రతి సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించబడుతుందని, ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, వినతిపత్రాలను ఈ వేదిక ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# దళిత స్పీకర్‌ను అవమానించిన తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలి

**( వాస్తవ తెలంగాణ. బోడుమట్పల్లి టేక్మాల్ మండలశీ )** సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యదర్శి తలారి అవినాష్ కుమార్‌తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసినట్లు వెలువడుతున్న అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను.స్పీకర్ పదవి అనేది ఒక వ్యక్తికి సంబంధించిన పదవి మాత్రమే కాదు. అది తెలంగాణ శాసనసభకు, ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతీక. ఆ పదవిలో ఉన్న వ్యక్తిని కులం, సామాజిక స్థాయి లేదా రాజకీయ భేదాలతో అవమానించడం ఏమాత్రం సమర్థనీయం కాదు. నిన్న కేసీఆర్ ఇదే చెప్పి పంపించారా దళిత సామాజిక వర్గానికి చెందిన స్పీకర్‌ను అవమానించేలా మాట్లాడాలని చెప్పి బీఆర్ఎస్ ఎమ్మెల్సీని అసెంబ్లీకి పంపించారా? దళిత నాయకుడు స్పీకర్‌గా ఉన్నాడనే కారణంతో ఆయనను గౌరవించడానికి మీ రాజకీయ అహంకారం అడ్డుగా వస్తుందా 'అధ్యక్షా' అని సంబోధించడానికి అంతటి అహంకారం ఎందుకు రాజకీయ విభేదాలు ఉండొచ్చు. ప్రభుత్వ



విధానాలను విమర్శించవచ్చు. స్పీకర్ నిర్ణయాలను ప్రశ్నించవచ్చు. కానీ ఒక సామాన్య కుటుంబం నుంచి ఎదిగి ప్రజల మద్దతుతో అత్యున్నత రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న దళిత నాయకుడిని వ్యక్తిగతంగా అవమానించడం మాత్రం ప్రజాస్వామ్య సంస్కృతికి విరుద్ధం. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ ఘటనపై తమ వైఖరిని స్పష్టంగా చెప్పాలి. ఇలాంటి వ్యాఖ్యలను పార్టీ సమర్థిస్తుందా? లేక ఖండిస్తుందా? ప్రజలకు సమాధానం చెప్పాలి. శాసన మండలి చైర్మన్ ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించి, నిబంధనల ప్రకారం విచారణ జరిపి, తప్పు నిర్ధారణ అయితే తగిన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. దళితుడైనా, బీసీ అయినా, ఎస్సీ అయినా, ఎస్టీ అయినా--- ప్రజాస్వామ్యంలో ప్రతి ప్రజాప్రతినిధికి సమాన గౌరవం ఉండాలి. స్పీకర్ పదవికి గౌరవం కాపాడాలి. దళిత నాయకుల ఆత్మగౌరవాన్ని కాపాడాలి. ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి. తలారి అవినాష్ కుమార్ సర్పంచ్‌ల సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి

# 17 వేల కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేసిన గుడ్డు జాట్ స్వామికి ఘన సన్మానం



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను కాలినడకన సందర్శిస్తూ విశిష్ట ఆధ్యాత్మిక యాత్రను పూర్తి చేసిన ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రీ గుడ్డు జాట్ స్వామివారిని తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం జనవాడ గ్రామానికి చెందిన శ్రీ హరిహరాత్మజ శ్రీ కాసాల యాదయ్య గురుస్వామి ఘనంగా సన్మానించారు. శ్రీ గుడ్డు జాట్ స్వామివారు భారతదేశ వ్యాప్తంగా 18 నెలల పాటు సుమారు 17,000 కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించి, 12 జ్యోతిర్లింగాలు, శక్తిపీఠాలు, చార్‌ధామ్ క్షేత్రాలతో పాటు అనేక ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారు. ఈ మహా యాత్ర అనంతరం ఆయన తన స్వగ్రామమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అలీగఢ్ జిల్లాలోని సుజావాలగఢ్ గ్రామానికి చేరుకుంటున్నారు.ఈ సందర్భంగా జనవాడ గ్రామ వాస్తవ్యులు, ఆధ్యాత్మిక మరియు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న శ్రీ హరిహరాత్మజ శ్రీ కాసాల యాదయ్య గురుస్వామి, బొంగు కిషోర్‌తో కలిసి ఉత్తరప్రదేశ్‌లోని మథుర నగరం సమీపంలోని గోకులం చింతాహరణ్ మందిరంలో యమునా నది తీరాన శ్రీ గుడ్డు జాట్ స్వామివారిని కలిసి అభినందించారు. ఆయన చేపట్టిన ఆధ్యాత్మిక యాత్ర దేశ యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడుతూ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యాదయ్య గురుస్వామి మాట్లాడుతూ, దేశంలోని పవిత్ర క్షేత్రాలను కాలినడకన సందర్శించడం ఎంతో గొప్ప సాధన అని, శ్రీ గుడ్డు జాట్ స్వామివారి సంకల్పం, భక్తి, అంకితభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. భక్తి, సేవ, సంస్కృతి పరిరక్షణకు ఇలాంటి యాత్రలు దోహదపడతాయని అన్నారు.

# నల్ల దుస్తులతో అసెంబ్లీకి రావడం నేరమా మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల తీరు సిగ్గుచేటు: బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్





**నదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాపటాన్‌చెరులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ధర్నాపటాన్‌చెరు అసెంబ్లీసమావేశాలకుహాజరయ్యేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణంలోని జాతీయ రహదారిపై నిరసన ధర్నా నిర్వహించారు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారి పిలుపు మేరకు నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధు గారితో కలిసి బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారుఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత సిగ్గుచేటని తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగబద్ధంగా నల్ల దుస్తులు ధరించి అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం నేరమా అని ప్రశ్నించారు ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల హక్కులను అడ్డుకునే విధంగా ప్రభుత్వంపోలీసులు వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని ఆ హక్కును కాలరాసే ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని మాద్రి పృథ్వీరాజ్ అన్నారు. ప్రజల హక్కులు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పృథ్వీరాజ్ అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, మహిళలుమం శ్రేణులు, అభిమానులు ఎన్టీఆర్వీ= యువసేన సభ్యులు తదితరులు కార్యక్రమం పాల్గొన్నారు.

# దళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు ఖండనీయం: బొల్లారం వెంకట్ రెడ్డి



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవిలో ఉన్న దళిత స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసిన వ్యాఖ్యలను శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని దెబ్బతీసే విధంగా చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్పీకర్ పదవి రాజ్యాంగబద్ధమైన గౌరవప్రదమైన బాధ్యత అని, ఆ పదవిలో ఉన్న వ్యక్తిపై వ్యక్తిగత దూషణలు చేయడం సమంజసం కాదన్నారు. బీఆర్ఎస్ నాయకులు స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని మరిచి అసభ్య పదజాలంతో మాట్లాడటం వారి అహంకార ధోరణికి నిదర్శనమని విమర్శించారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్‌ను అవమానించడం అంటే కేవలం ఒక వ్యక్తిని కాదు, యావత్ దళిత సమాజాన్ని అవమానించినట్లేనని బొల్లారం వెంకట్ రెడ్డి అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు సామాజిక వర్గాల మనోభావాలను దెబ్బతీసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, స్పీకర్‌తో పాటు దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగబద్ధ సంస్థలు, పదవుల పట్ల గౌరవం చూపించడం ప్రతి రాజకీయ నాయకుడి బాధ్యత అని ఆయన అన్నారు. లేనిపక్షంలో ప్రజలే తగిన సమయంలో తగిన విధంగా స్పందించి బీఆర్ఎస్ నాయకులకు గుణపాఠం చెబుతారని బొల్లారం వెంకట్ రెడ్డి హెచ్చరించారు.

# బ్రాహ్మణపల్లి రైల్వే గేట్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించాలి... మల్లేష్ గౌడ్, అశోక్ అశోక్ సాదుల


RAGHUNANDAN RAO MADHAVANENI
MEMBER OF PARLIAMENT
(LOK SABHA)
MEDAK - TELANGANA

To,
The General Manager,
South Central Railway,
Rail Nilayam,
Secunderabad.

Sir,

Thanking you,

Yours faithfully,

(M. Raghunandan Rao)

7 SEP 2026
S.C. Railway, Secunderabad

**శివ్వంపేట వాస్తవ తెలంగాణ న్యూస్:** శివ్వంపేట మండలానికి సమీపంలో ఉన్న బ్రాహ్మణపల్లి రైల్వే గేట్ వల్ల ఎన్నో ఏండ్లుగా నర్సాపూర్ – గజ్వేల్ నియోజకవర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న బ్రాహ్మణపల్లి రైల్వే గేట్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సూచన మేరకు భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్, ఆధ్వర్యంలో దక్షిణ మధ్య రైల్వే, రైల్ నిలయం సికింద్రాబాద్ లో రైల్వే జనరల్ మేనేజర్ కిరణ్ కుమార్



కి సమస్యను వివరించి రఘునందన్ రావు ఇచ్చిన రిక్వెస్ట్ లెటర్ ను ఆయనకు అందజేయడం జరిగింది. అనంతరం రైల్వే జనరల్ మేనేజర్ మాట్లాడుతూ అతి త్వరలో సమస్యను పరిశీలించి బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రారంభిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల , ఎరుకల భిక్షపతి, అల్లీపూర్ సర్పంచ్ చింతకాయల కుమార్ ,మండల ఉపాధ్యక్షులు అయ్యగారి షాదుల్లా గారు తదితరులు పాల్గొన్నారు.

# ఆపద అభివాన్యుడు......

## అభిమానికి ఆర్థిక సాయం మనోరాబాద్ లో వైకుంఠ రథం బౌకర్ణ మానవత్వం చాటుకున్న చిటుకుల మైపాల్ రెడ్డి





**వాస్తవ తెలంగాణ సెప్టెంబర్ 7 నాగరాజు ప్రతినిధి** మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మనోహరాబాద్ మండలం కు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు శ్రీ లక్ష్మి రాంరెడ్డి చారిట్రబుల్ ట్రస్ట్ ద్వారా వైకుంఠ రథం గ్రామానికి వైకుంఠ రథం అందజేశారు అలాగే తూప్రాన్ మున్సిపల్ కు చెందిన వడియారం మహేష్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు అయితే వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జరిగే నర్సింగ్ రావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిపాల్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# చిన్నశంకర్‌పల్లి రాజరాజేశ్వరి ఆలయంలో వైభవంగా మహా భస్మాభిషేకం

## శ్రావణమాసం చివరి సోమవారం భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం



**శంకర్‌వల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో గల చిన్నశంకర్‌పల్లి శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, మహా భస్మాభిషేకం, అభిషేక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల గోవింద నామస్మరణలతో మార్మోగింది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం హోటల్ అంజయ్యగౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో పరిసర ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు.

# ప్రజాధనం ఖర్చు చేస్తూ ప్రజలకు దూరంగా ఉంటున్న ప్రతి పక్ష నాయకుడు కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

## సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ..!



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్)ను శాసనసభలో ప్రతిపక్ష నేత పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజాధనంతో జీతభత్యాలు పొందుతూ ప్రజలకు, శాసనసభకు దూరంగా ఉంటున్న కేసీఆర్ తక్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల సమస్యలను శాసనసభలో ప్రస్తావించి,వారి గొంతుకగా నిలవాల్సిన ప్రతిపక్ష నేత బాధ్యతను కేసీఆర్ విస్మరించారని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పదేళ్ల కాలంలో రాష్ట్ర అభివృద్ధి కంటే విధ్వంసమే ఎక్కువగా జరిగిందని,పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని అసెంబ్లీకి రాని కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ డిమాండ్ చేస్తూ ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని వారు ఆరోపించారు. శాసనసభకు రాకుండా,ప్రజల సమస్యలపై మాట్లాడకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌తో ఎవరికీ కూడా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు.కేసీఆర్‌కు ప్రతిపక్ష నేత హోదాలో జీతభత్యాల కోసం రూ.1.24 కోట్లు,భద్రత,బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు,ఇతర వసతుల కోసం మరో రూ.21 కోట్లకు పైగా ప్రజాధనం ఖర్చు అవుతుందని ప్రజాధనంతో ఫామ్ హౌస్‌కు పరిమితమైన కేసీఆర్‌కు ప్రధాన ప్రతిపక్ష నేతగా కొనసాగే అర్హత లేదంటూ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రజాపాలనలో రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో

,ప్ర తి పట్టణంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రతి గ్రామంలో,ప్రతి పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పెద్దపీట వేస్తూ పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ అన్నారు.

# నాగారం డివిజన్ లో అన్నమయ్య కాలనీ లో నూతన కమిటీ ఎన్నిక..

## అధ్యక్షులుగా వాళ్లలశ్రీనివాస్ గౌడ్..కార్యదర్శిగా ప్రభాకర్..

**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ లో అన్నమయ్య కాలనీ జనరల్ బాడీ సమావేశము.




General Executive members
Executive committee members
1. president . G Srinivas Goud
2. vice president G. Ramesh Goud/ SHAJI NAFR
3. General Secretary prabhakar
4. Jt Secretary chandra Sekhar
5. Treasurer ARMRAO
6. Members KIRAN Kumar
7. " prakash Chari
8. " Lakshman
SENIOR Advisors
1. RAMBABU
2. K KRISHNA REDDY

నిర్వహించబడినది. ఈ సమా వేశంలో వినాయక చవితి ఉత్సవాల గురించి మరియు కాలనీ కమిటీ , జనరల్ఎక్జిక్యూటివ్ సభ్యులు ను ఎన్నుకోవడం జరిగినది. అన్నమయ్య కాలనీ 1. అధ్యక్షుడు:.శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షుడు:జి. రమేష్ గౌడ్/షాజీ నాఫర్ . ప్రధాన కార్యదర్శి: ప్రభాకర్ సహాయ కార్యదర్శి ఏర్ఎం రావ్, కోశాధికారి చంద్ర శేఖర్,ఎక్స్క్యూటివ్ సభ్యులు కిరణ్ కుమన్ ,ప్రకాష్ చారి ,:లక్ష్మణ్ సీనియర్ సలహాదారులు రామ్ బాబు ,కృష్ణ రెడ్డి. నూతన కమిటీ సభ్యులు గా ఎన్నికయ్యారు. కాలనీ సమస్యల పరిష్కారానికి, అభివృద్ది కి కలిసి కట్టుగా పని చేస్తామని కమిటీ సభ్యులు అద్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# వినాయక చవితి వేడుకలకు పోలీసుల భద్రతా మార్గదర్శకాలు జారీ...

## శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి: సి.ఐ రుద్వీర్ కుమార్

**శంకర్‌వల్లి వాన్తవ తెలంగాణ న్యూన్;** వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ శంకర్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సి.ఐ) రుద్వీర్ కుమార్ వినాయక ఉత్సవ కమిటీలకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సి.ఐ రుద్వీర్ కుమార్ మాట్లాడుతూ, వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపనకు ముందు పోలీసు, మున్సిపల్, విద్యుత్ శాఖల అనుమతులు తప్పనిసరిగా పొందాలని సూచించారు. ప్రతి మండపానికి ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి, వారి గుర్తింపు పత్రాలతో కూడిన వివరాలను అధికారులకు సమర్పించాలని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా రహదారులపై మండపాలు ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు. భద్రతా చర్యల్లో భాగంగా రాత్రి వేళల్లో కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలను నివారించేందుకు నాణ్యమైన విద్యుత్ వైరింగ్, ఇసుక బకెట్లు, అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. పెద్ద మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా భద్రతను మరింత



పటిష్టం చేయవచ్చని పేర్కొన్నారు. ధ్వని కాలుష్య నియంత్రణలో భాగంగా రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్‌స్పీకర్ల వినియోగం నిషేధమని తెలిపారు. మండపాల పరిసరాల్లో మద్యం సేవించడం, జూదం నిర్వహించడం పూర్తిగా నిషేధమని హెచ్చరించారు. అలాగే ఇతర మతాల మనోభావాలను దెబ్బతీసే నినాదాలు, ఫ్లెక్సీలు, ప్రచార సామగ్రిని ప్రదర్శించరాదని సూచించారు. విగ్రహ నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా పోలీసులు నిర్దేశించిన మార్గాల్లోనే ఊరేగింపులు నిర్వహించాలని, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉన్న వాహనాలు మరియు లైసెన్స్ కలిగిన డ్రైవర్లనే వినియోగించాలని తెలిపారు. నిమజ్జన సమయంలో పిల్లలు, యువకుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉత్సవ కమిటీలకు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అత్యవసర పరిస్థితుల్లో 100 లేదా 112 నంబర్లకు ఫోన్ చేయాలని సి.ఐ రుద్వీర్ కుమార్ ప్రజలను కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్, సి.ఐ రుద్వీర్ కుమార్, ఎస్.ఐలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం లో ప్రగతి పాలీ క్లినిక్ మరియు వెంకట రమణ ఫార్మసీ ప్రారంభం..

## -ముఖ్య అతిథిగా ఏనుగు సుదర్శన్ రెడ్డి..

**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్-5 పరిధిలో కర్ర వెంకటేశ్వర్ కూతురు కర్ర ప్రగతి నూతనంగా “ప్రగతి పాలీ క్లినిక్ & వెంకటరమణ ఫార్మసీ” నూతనంగా గ్రాండ్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏనుగు సుదర్శన్ రెడ్డి సర్దార్ పుట్టం పురుషోత్తమ రావు మరియు కౌకుట్ల చంద్రారెడ్డి మరియు నాయకులు ప్రారంభోత్సవంలో పాల్గొనడం జరిగింది.బీజేపీ నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ముందుకొచ్చిన డాక్టర్ కర్ర ప్రగతి ప్రియా (ఎంబిబిఎస్) కి నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ క్లినిక్ ద్వారా స్థానిక ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందాలని ఆకాంక్షిస్తూ మరొక్క సారి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లాల తిర్మల్ రెడ్డి,ఏనుగు రాజిరెడ్డి ,నాగరాజు యాదవ్,పోతంశెట్టి వెంకటేశ్వర రావు,మామిడి జంగారెడ్డి,సంపత్ యాదవ్ తోట నరేష్,సూర్య శేఖర్ రెడ్డి,వల్లాల శ్రీనివాస్,జూపల్లి నరేష్,సురేందర్ రెడ్డి,నాగ మల్లేశ్వర్, బిఎస్ఎన్ఎల్ రమేష్,సతీష్ రెడ్డి,వినయ్ రెడ్డి పాల్గొన్నారు.




# కుషాయిగూడలో మహిళ మృతి

**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ కాప్రా సర్కిల్ కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వైష్ణవి ఎంక్లేవ్‌లో ఆదివారం రాత్రి విషాద ఘటన చోటుచేసుకుంది. తిరుపతికి చెందిన డాక్టర్ కాక కీర్తి (28) తండ్రి యుగంధర్ సంవత్సరాలు. నివాసం వైష్ణవి ఎంక్లేవ్.ఇటీవల రాఘవతో వివాహం జరిగినట్లు సమాచారం. గత కొన్ని నెలలుగా ఆమె కుషాయిగూడ వైష్ణవి ఎంక్లేవ్‌లో నివాసం ఉంటోంది. ఆదివారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందినట్లు సమాచారం. కీర్తి గత రెండేళ్లుగా ప్రైవేట్ హాస్పిటల్‌లో డాక్టర్‌గా పనిచేస్తున్నట్లు తెలిసింది. ఘటనపై సమాచారం అందుకున్న కుషాయిగూడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ఘటనకు గల పూర్తి కారణాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది. కుటుంబ సభ్యులు, స్థానికులను విచారిస్తూ ఘటనకు దారితీసిన పరిస్థితులపై పోలీసులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడయ్యే అవకాశం ఉంది. డాక్టర్ కీర్తి తన అద్దెకు ఉంటున్న ఇంట్లో ఉరేసుకొని చనిపోయారు. ఆమె మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ కి తరలించడం అయినది. ఆమె తల్లిదండ్రులు తిరుపతి నుంచి వస్తున్నారు. రాగానే వారి వద్ద పిటిషన్ తీసుకొని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది అని కుషాయిగూడ పోలీస్ లు తెలిపారు.



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794

# విమర్శలకు 'రూ.280 కోట్లు' సమాధానం!

**ఆసుపాకలో హోరెత్తిన కాంగ్రెస్ '1000 రోజుల పాలన' సంబరాలు**
**అభివృద్ధి చూసి విమర్శలు చేయండి: వైస్ చైర్‌పర్సన్ జూపల్లి రమేష్ బాబు**
**అశ్వారావుపేట ప్రగతికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మార్క్ పాలన**
**తరలివచ్చిన జనం.. పండుగ వాతావరణంలో వేడుకలు**





**అశ్వారావుపేట, సెప్టెంబర్ 7 వాస్తవ తెలంగాణ** "అభివృద్ధి కళ్లముందే కనిపిస్తుంటే.. రాజకీయ ఉనికి కోసం విమర్శలు చేయడం ప్రజలను మోసం చేయడమే" అని అశ్వారావుపేట మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్, యువ నాయకుడు జూపల్లి రమేష్ బాబు ఘాటుగా వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఆసుపాక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 'వెయ్యి రోజుల పాలన--ప్రగతి పండుగ'ను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు ప్రజలు, మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఆసుపాక గ్రామం ప్రాంగణం జనసందోహంగా మారింది.

**విమర్శలు చేసేవారికి కళ్లముందే మార్పు!**

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జూపల్లి రమేష్ బాబు మాట్లాడారు. నిధులు తీసుకురావడం చేతగాక, ప్రజాక్షేత్రంలో పనులు చేతకాని కొందరు నాయకులు చౌకబారు విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. మాటలతో కాదు.. రూ.280 కోట్లకు పైగా సంక్షేమ, అభివృద్ధి పనులతోనే తాము విమర్శకులకు జవాబు ఇస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దార్శనికతతో నియోజకవర్గంలో రికార్డు స్థాయి నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు.

రహదారుల కష్టాలకు స్వస్తి: నియోజకవర్గంలో రహదారుల విస్తరణకు రూ.40 కోట్లు కేటాయించి పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నారు. పేరాయిగూడెంలో రూ.4 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయింది.

ఆరోగ్య రంగంలో విప్లవం: రూ.36 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి రూపురేఖలు మారుతున్నాయని, 10 మంది నిపుణులైన వైద్యులను అందుబాటులోకి తెచ్చి ఉచిత వైద్యాన్ని ప్రజల ముంగిట్లోకి తెచ్చామని స్పష్టం చేశారు. విమర్శలు చేసేవారు ఒక్కసారి ఆసుపత్రి **పనులను పరిశీలించాలని సవాల్ విసిరారు.**

భవిష్యత్తుకు రూ. 200 కోట్లు: విద్యార్థుల చదువు కోసం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ రూ.200 కోట్ల వ్యయంతో సమీకృత, గురుకుల పాఠశాల భవనాలను నిర్మిస్తోందన్నారు.

పట్టణ అందాలు: పట్టణంలో సెంట్రల్ లైటింగ్ పనులతో రహదారులు వెలుగులీనుతున్నాయని వివరించారు.

**ప్రజా తీర్పుకు గౌరవం.. పాలనకు లభిస్తున్న మద్దతు:**

వెయ్యి రోజుల్లో ప్రగతి పథంలో పయనిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు లభిస్తోందని, సంక్షేమ పథకాలతో పాటు మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం సరికొత్త అధ్యాయం సృష్టిస్తోందని రమేష్ బాబు అన్నారు.

ఈ వేడుకల్లో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం, సర్పంచులు,

మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు, నాయకులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పాలన పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల వైఫల్యాలను నిరసిస్తూ..



**వాస్తవతెలంగాణాడైలీ న్యూస్ /.** కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని తీవ్రమైన ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ పక్షాన వినతిపత్రం సమర్పణ. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు గడిచినా హామీలను నెరవేర్చలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో ట్టిఎస్బీసీల్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్, మాజీ చైర్మన్, మన్నె క్రిషంక్, కాంటెస్టెడ్ ఎంఎల్ఏ నివేదిత కలిసి చేపట్టిన కార్యక్రమం ముగింపు సందర్భంగా సోమవారం నిరసన తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక, రాష్ట్ర సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో నిరసన వ్యక్తం చేస్తూ కంటోన్మెంట్ బోర్డు సీఈఓకు వందలాది వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా గజ్జెలనగేష్ గారు కంటోన్మెంట్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో స్థానిక ఎమ్మెల్యే విఫలమయ్యారని ఆరోపించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలను ప్రస్తావించేందుకు వెళ్తున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు, గ్యారంటీలపై అసెంబ్లీలో చర్చకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై స్థానిక ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు వైస్ ప్రెసిడెంట్ జక్కుల మహేశ్వర రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు అనిత ప్రభాకర్, పనస నలిని కిరణ్, పాండు యాదవ్, శ్యామ్ కుమార్, లోక్నాథ్, మాజీ మార్కెట్ చైర్మన్ టీ ఎన్.శ్రీనివాస్, కే బి శంకర్, సంతోష్, ఉద్యమకారులు రావుల సతీష్, షేర్విన్, మురళి యాదవ్, రవి కుమార్, మరియు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**అధికారులను ఆదేశించిన కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి**



**మేడ్చల్--మల్కాజిగిరి వాస్తవ తెలంగాణ** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా, నిబంధనల ప్రకారం పరిశీలించి వెంటనే పరిష్కరించాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్‌తో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, సివిల్ సప్లైస్, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 105 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి వేగంగా పరిష్కారం చూపాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి అర్జీపై తీసుకున్న చర్యల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ మాలతి, లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై తాతా మధు వ్యాఖ్యలకు ఖండన



**కారేపల్లి,వాస్తవ తెలంగాణ** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ నేత తాతా మధు చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు, అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు ఆదేర్ల రాములు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవికి గౌరవం ఇవ్వకుండా అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు.స్పీకర్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని, రాజకీయ విభేదాలను వ్యక్తిగత దూషణలకు తీసుకెళ్లకుండా హుందాగా వ్యవహరించాలని సూచించారు. శాసనసభ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉందన్నారు.తాతా మధు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా రాజకీయ నాయకులు సంయమనం పాటించాలని కోరారు.

# గిరిజన దర్బార్ లో గిరిజనులు సమర్పించిన వినతులకు సత్వర పరిష్కారం చూపాలి : ఐటీడీఏ పీవో బి రాహుల్

**గిరిజనుల ప్రతి విన్నపాన్ని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి**



**భద్రాచలం వాస్తవ తెలంగాణ** వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చే గిరిజనులు గిరిజన దర్బార్లో సమర్పించే వినతులకు సత్వర పరిష్కారం చూపాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఐటీడీఏ యూనిట్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటిడిఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి ఏజెన్సీ గిరిజన గ్రామాల నుంచి వచ్చిన గిరిజనుల వినతులు, సమస్యల ఫిర్యాదులను ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ డి సి ట్రైబల్ వెల్ఫేర్ ఆనందకుమార్, గురుకులం ఆర్ సి ఓ అరుణకుమారి, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఎడిఎంహెచ్వో సైదులు తో కలసి స్వీకరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఉపాధి, పెన్షన్లు, గృహాలు, మౌలిక వసతులు, సామాజిక భద్రత తదితర సమస్యలను గిరిజనులు పి ఓ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో మాట్లాడుతూ.. ఆదివాసి గిరిజనుల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు గిరిజన దర్బార్ కార్యక్రమం ప్రభుత్వం కల్పించిన ముఖ్యమైన వేదిక అని అన్నారు. గిరిజనుల నుంచి స్వీకరించిన ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా సంబంధిత శాఖల యూనిట్ అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు.ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి ఎలాంటి అవకాశం ఉండకూడదని ఐటీడీఏ పీవో తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య స్వభావాన్ని బట్టి సంబంధిత శాఖలకు వెంటనే పంపించాలని సూచించారు. తక్షణమే



పరిష్కరించగల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, క్లిష్టమైన సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయంతో గిరిజన ప్రజల సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని పిఓ సూచించారు. గిరిజన దర్బార్ లో స్వీకరించిన ప్రతి వినతిపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ, పరిష్కార స్థితిని పరిశీలించాలని యూనిట్ అధికారులను ఆదేశించారు. గిరిజనుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా స్పందించి, ప్రభుత్వ సేవలను అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందించాలని తెలిపారు. ప్రజలు తమ దరఖాస్తులతో పాటు సమస్యకు సంబంధించిన అవసరమైన ఆధార పత్రాలను సమర్పిస్తే పరిష్కారం మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందని పిఓ తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించేందుకు ప్రతి యూనిట్ అధికారి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**గిరిజన దర్బార్ లో వచ్చిన దరఖాస్తులు**

పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యం కల్పించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనాధారం పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, ఎల్ టి ఆర్ భూముల సమస్యలు పరిష్కరించుట కొరకు, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో చేరడానికి శిక్షణలు అందించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, పంట పొలాలకు నీరు అందించడానికి కరెంటు, బోరు, మోటారు ఇప్పించుట కొరకు, రైతుబంధు రుణాలు ఇతర ఆర్థిక ప్రయోజనాలు కల్పించుట కొరకు గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, ఏవో సున్నం రాంబాబు, పి వి టి జి అధికారి గన్యా, ఎల్ టి ఆర్ డి టి మణిధర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, మిషన్ భగీరథ వర్క్ ఇన్స్పెక్టర్ వీరారెడ్డి, వివిధ శాఖల సిబ్బంది స్వాతి, కార్తీక్, వెంకటేశ్వర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసులతో దద్దరిల్లిన ఏటూర్‌నాగారం ఐటీడీఏ

**తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఐటీడీఏ మార్చ్--ముట్టడి హక్కులు, అస్తిత్వ పరిరక్షణ కోసం భారీ నిరసనలో పాల్గొన్న తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ వేలాదిగా తరలివచ్చిన ఆదివాసులు. మార్మోగిన నినాదాలు**





**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 7 వాస్తవ తెలంగాణ** ఆదివాసుల హక్కులు, అస్తిత్వం, చట్టపరమైన రక్షణలను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ తుడుందెబ్బ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఏటూర్‌నాగారం ఐటీడీఏ మార్చ్--ముట్టడి కార్యక్రమం భారీగా విజయవంతమైంది. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఆదివాసులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఏటూర్‌నాగారం ఐటీడీఏ పరిసర ప్రాంతాలు ఆదివాసీ నినాదాలతో మార్మోగాయి.ఉదయం నుంచే వివిధ గ్రామాల నుంచి ఆదివాసులు గుంపులుగా ఏటూర్‌నాగారం చేరుకున్నారు. యువతీ యువకులు, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ హక్కుల కోసం గళమెత్తారు. సంప్రదాయ పద్ధతిలో నినాదాలు చేస్తూ, ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఐటీడీఏ కార్యాలయం వైపు మార్చ్ నిర్వహించారు. అనంతరం ఐటీడీఏ కార్యాలయాన్ని ముట్టడించి తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

**5వ షెడ్యూల్, పీసా చట్టాల అమలుకు డిమాండ్**

షెడ్యూల్డ్ ప్రాంతాల్లో రాజ్యాంగం కల్పించిన 5వ షెడ్యూల్ రక్షణలను పటిష్టంగా అమలు చేయాలని, పీసా చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసి గ్రామసభలకు ఉన్న అధికారాలను కాపాడాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ఆదివాసీ ప్రాంతాల్లో తీసుకునే నిర్ణయాల్లో స్థానిక ఆదివాసీల అభిప్రాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఆదివాసీ భూములు, అటవీ వనరులు, జల వనరులు, సహజ సంపదపై ఆదివాసీల హక్కులను కాపాడాలని నాయకులు డిమాండ్ చేశారు. రాజ్యాంగం, చట్టాలు ఆదివాసీలకు కల్పించిన రక్షణలను కాగితాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు.

**విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించాలి**

ఆదివాసీ యువతకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న విద్యా, వైద్య, రవాణా, ఉపాధి సమస్యలను ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని కోరారు.

గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, ఆసుపత్రులు, రహదారులు తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని అన్నారు. ఆదివాసీ యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో వారికి రాజ్యాంగపరంగా లభిస్తున్న హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.

**ఆదివాసీ ప్రాంతాల సమస్యలపై ప్రత్యేక దృష్టి**

ఏటూర్‌నాగారం ఐటీడీఏ పరిధిలోని ఆదివాసీ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారులు, ప్రభుత్వం తక్షణమే గుర్తించి పరిష్కరించాలని తుడుందెబ్బ నాయకులు కోరారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కొరత, విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, ఉపాధి వంటి సమస్యలపై ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు.

ఆదివాసుల హక్కులు, అస్తిత్వం, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంలో ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఆదివాసీల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో మరింత పెద్దస్థాయిలో ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని నాయకులు హెచ్చరించారు.

**ఐక్యంగా తరలివచ్చిన ఆదివాసులు**

వేలాది మంది ఆదివాసులు ఏటూర్‌నాగారం ఐటీడీఏకు తరలిరావడంతో పరిసర ప్రాంతం మొత్తం జనసంద్రంగా మారింది. ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శాంతియుతంగా నిర్వహించిన మార్చ్--ముట్టడి కార్యక్రమం విజయవంతం కావడంతో తుడుందెబ్బ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఆదివాసుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత నాయకులతో చర్చలు జరిపి పరిష్కార మార్గాలను చూపాలని వారు డిమాండ్ చేశారు.ఆదివాసుల హక్కులు, అస్తిత్వం, రాజ్యాంగ రక్షణల కోసం తమ పోరాటం కొనసాగుతుందని తుడుందెబ్బ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు తుర్సా చంటి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుభద్ర కార్యదర్శి మీచ్చ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాతా మధు శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలి

**దళిత స్పీకర్‌పై అసభ్య వ్యాఖ్యలకు ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**
**కేసీఆర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలి: రావుల నాని**



**ములుగు సెప్టెంబర్ 7 వాస్తవ తెలంగాణ** దళితుడైన తెలంగాణ శాసనసభ స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డివిజన్ చైర్మన్ రావుల నాని అన్నారు. తాతా మధు శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటు, ఆయనపై ఎస్సీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

దళిత స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ చేసిన దిగజారుడు వ్యాఖ్యలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్షమాపణ చెప్పాలని రావుల నాని డిమాండ్ చేశారు. ఒక దళిత స్పీకర్‌ను ఉద్దేశించి తీవ్రమైన పదజాలం ఉపయోగించడం అత్యంత అభ్యంతరకరమని, ఇది కేవలం ఒక వ్యక్తిని అవమానించడం మాత్రమే కాకుండా దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యగా తెలంగాణ సమాజం భావిస్తోందని పేర్కొన్నారు.సభలో ప్రజా సమస్యలపై మాట్లాడే ధైర్యం లేక, తమ నాయకుడు అసెంబ్లీకి హాజరుకాకపోవడంపై సమాధానం చెప్పలేక విషయాన్ని పక్కదారి పట్టించేందుకు బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు, చర్యలకు పాల్పడుతున్నారని రావుల నాని విమర్శించారు.రాజకీయ భేదాలు ఉండొచ్చని, పరస్పరం విమర్శలు చేసుకోవచ్చని అన్నారు. అయితే స్పీకర్ పదవికి, వ్యక్తిగత గౌరవానికి, దళితుల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా అసభ్య పదజాలం ఉపయోగించడం ఏమాత్రం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు.

తాతా మధు వ్యాఖ్యలపై తెలంగాణ సమాజం ముక్తకంఠంతో ఖండించాలని రావుల నాని కోరారు. దళితుల గౌరవాన్ని కాపాడేందుకు సంబంధిత అధికారులు, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# సెప్టెంబర్ 11 నుంచి 24 వరకు జిల్లావ్యాప్తంగా ఇంటింటి కుష్ఠు వ్యాధి గుర్తింపు సర్వే

## తొలిదశలోనే కుష్ఠు వ్యాధిని గుర్తించి చికిత్స అందిస్తే అంగవైకల్యాన్ని నివారించవచ్చు

## జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

**వాస్తవ తెలంగాణ** జిల్లాలో సెప్టెంబర్ 11వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటింటి కుష్ఠు వ్యాధి గుర్తింపు సర్వేకు సంబంధించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సోమవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మాట్లాడుతూ, “అంగవైకల్యాన్ని నివారించడానికి ముందుగానే కుష్ఠు వ్యాధిని గుర్తించి చికిత్స అందిస్తాము’’ అనే లక్ష్యంతో జిల్లావ్యాప్తంగా రెండు వారాల పాటు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుష్ఠు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, సకాలంలో చికిత్స అందించడం ద్వారా వ్యాధి తీవ్రతను తగ్గించడంతో పాటు అంగవైకల్యాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రజలు ఈ సర్వేకు పూర్తి సహకారం అందించాలని, ఆరోగ్య సిబ్బంది తమ ఇళ్లకు వచ్చినప్పుడు కుటుంబ సభ్యుల ఆరోగ్య వివరాలను తెలియజేసి పరీక్షలకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. శరీరంపై స్పర్శ తెలియని లేదా స్పర్శ తగ్గిన అనుమానాస్పద మచ్చలు కనిపించినట్లయితే వాటిని నిర్లక్ష్యం చేయకుండా సర్వే బృందానికి తెలియజేసి పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. కుష్ఠు వ్యాధికి సంబంధించిన లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా వ్యాధి ఇతరులకు వ్యాప్తి చెందకుండా నియంత్రించడంతో పాటు, బాధితులకు సకాలంలో చికిత్స అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. సర్వేలో భాగంగా ఆశా కార్యకర్తలు, ఎంపిక చేసిన పురుష ఆరోగ్య కార్యకర్తలు బృందాలుగా ఏర్పడి జిల్లాలోని ప్రతి ఇంటినీ సందర్శించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి కుటుంబంలోని సభ్యులను ఆరోగ్య సిబ్బంది పరిశీలించి, కుష్ఠు వ్యాధికి సంబంధించిన అనుమానాస్పద లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తిస్తారని చెప్పారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని కోరారు. ఇంటింటి సర్వేలో భాగంగా అనుమానిత కేసులను గుర్తించిన అనంతరం, సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం ద్వారా మరోసారి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ వివరించారు. వైద్య పరీక్షల్లో కుష్ఠు వ్యాధి నిర్ధారణ అయిన వారికి వెంటనే మల్టీ డ్రగ్ థెరపీ -- బహుళ ఔషధ చికిత్స అందించనున్నట్లు తెలిపారు. చికిత్సను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా వ్యాధిని పూర్తిగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. కుష్ఠు వ్యాధికి సంబంధించిన పరీక్షలు, చికిత్సను ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందిస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన వ్యక్తులు చికిత్స విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సూచనల మేరకు మందులు వినియోగించాలని సూచించారు. కుష్ఠు వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలు, భయాలను తొలగించి, వ్యాధి లక్షణాలు ఉన్నవారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో నిర్వహించనున్న ఇంటింటి కుష్ఠు వ్యాధి గుర్తింపు సర్వేను విజయవంతం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య సిబ్బంది తమ ఇళ్లకు వచ్చినప్పుడు కుటుంబ సభ్యులందరూ పరీక్షలకు సహకరించి, అనుమానాస్పద లక్షణాలు ఉంటే ఎటువంటి సంకోచం లేకుండా తెలియజేయాలని సూచించారు. తొలిదశలో వ్యాధిని గుర్తించడం –



– సకాలంలో చికిత్స అందించడం
-- అంగవైకల్యాన్ని నివారించడం

అనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం, వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో ఈ సర్వేను సమర్థవంతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో వెన్నెల శ్రీను,

జిల్లా లెప్రసీ, టీబీ, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ బి.భాను నాయక్, డీఈఓ ఎల్.చంద్రకళ, పలువురు జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.